## క్లుప్తంగా

### నేడు ఎమ్మెల్యే పర్యటన

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా కొరటికల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ భవనం నిర్మాణ పనులకు, పల్లెర్లలో మహిళా భవనం నిర్మాణ పనులకు, సిద్ధాపురంలో యాదవ సంఘం భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

### నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

**రామన్నపేట :** రైతు భరోసా పథకం అమలు గురించి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకు బుధవారం పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు రామన్నపేట సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరు కానున్నట్లు తెలిపారు.

### భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

**రాజాపేట:** మండలంలోని రఘునాథపురం, రాజాపేట గ్రామాల్లో మంగళవారం ఉదయం భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వీధుల్లో ఏకనామ సంకీర్తన భజన చేస్తూ స్థానిక ఆలయాలను సందర్శిస్తూ నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ, దీపారాధన, గీతా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు ఉప్పల రమేష్, బల్ల దామోదర్, బొడ్డుల వెంకటేశం, వల్లకాటి బాబూరావు, సామల భాస్కర్, నాళ్ల శేఖర్, వివేక్, బిజ్జాల ఈశ్వర్ పాల్గొన్నారు.

### జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

**మోటకొండూర్:** ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో యువజన నాయకులతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగ కల్పన చేస్తామని నమ్మబలికి గద్దెనెక్కిందని నేడు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల హామీలను విస్మరించిదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం పట్టణ అధ్యక్షులు బొట్ల మహేష్, నాయకులు కొంపెల్లి నరసింహ, వంగపల్లి నరేష్ పాల్గొన్నారు.

### అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలి

**యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్):** అధిక ఫీజులను అరికట్టాలని కోరుతూ సీఆర్‌పీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలో ఎలాంటి అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్నారన్నారు. పుస్తకాలు, ఫౌండేషన్ పేరు మీద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేడవత్ అశోక్ నాయక్, జాయింట్ సెక్రటరీ సిద్దులు, ఉపేందర్ పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే లక్ష్యం

**భూదాన్‌పోచంపల్లి :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమా ర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొక్క రామకృష్ణారెడ్డికి వైద్యఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఉప్పునూతుల వెంకటేశ్‌యాదవ్, చిలుకల సంతోష్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### పాత ఇనుప సామాను దుకాణాన్ని తొలగించాలి

**మోత్కూరు :** మున్సిపల్ కేంద్రంలో నివాస గృహాల మధ్య ఉన్న పాత ఇనుప సామాను దుకాణాన్ని తొలగించాలని కోరుతూ పలువురు కాలనీ వాసులు మంగళవారం మంగళవారం మోత్కూరు మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, మహేష్, చంద్రశేఖర్, మధు, హరిబాబు, లోకేష్, కిరణ్మయి, అరుణ, సురేష్, సందీప్ పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**భూదాన్‌పోచంపల్లి :** పోచంపల్లి అర్బన్‌బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీఆర్ యువసేన ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రానికి చెందిన ఐదుగురు నిరుపేద చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకంలో ఏడాదిపాటు పొదుపు పథకం డబ్బులు కట్టుకొనేందుకు రూ. 48వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రమేష్, పాలాది యాదగిరి, ముస్కూరి నర్సింహ, రాజారమేష్, సీత పాండు, పురుషోత్తం, హనుమంత్, ప్రవీణ్, నర్సింహ, మహేందర్ పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** మండల కేంద్రానికి చెందిన పరిగెల మధు కుమారుడు యశ్వంత్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని యూత్ కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి సందీప్ రెడ్డి మంగళవారం మంత్రి కోమటి రెడ్డి వెంకటట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన రూ. 50వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

---

### ● కోతకు గురైన చెరువు కట్ట..!



కోతకు గురైన పెద్ద చెరువు కట్ట

**భువనగిరిటౌన్ :** పట్టణంలోని పెద్దచెరువు కట్ట కోతకు గురై నెర్రెలు బారింది. పరిస్థితి ఇలా ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం వర్షా కాలంలో కట్ట మరింత కోతకు గురై కట్ట తెగే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులకు ప్రజలు విన్నవించుకున్నా చెరువు కట్టకు మరమ్మతులు చేస్తామని అంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. చెరువులోకి నీరు చేరితే కట్ట తెగి చెరువు కింద ఉన్న పొలాలన్నీ కోతకు గురయ్యే అవకాశం ఉందని పలువురు రైతులు వాపోతున్నారు. ఇటీవల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పెద్ద చెరువు పరిశీలించి కట్టకు మరమ్మతులు చేయాలని ఆదేశించినా ఇప్పటి వరకు సంబంధింత అధికారులు పట్టించుకోకపోడం గమనార్హం. ఇప్పటికై నా సంబంధిత అధికారులు స్పందించి చెరువు కట్టకు మరమ్మతులు చేసి చెరువు కట్ట కోతకు గురికాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## 'రైతు భరోసా' పథకంపై అభిప్రాయ సేకరణ

**గుండాల:** మండల కేంద్రంలో పీఏసీఎస్ ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. పది ఎకరాలు సాగు చేసుకుంటున్న రైతులకు రైతు భరోసా పథకం అందించాలని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డీసీఓ పి.నాగమణి మాట్లాడుతూ రైతుల సూచనలు, సలహాల మేరకే పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీ ఎస్ చైర్మన్ లింగాల భిక్షం, వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి, ఏఓ లావణ్య, సీఈఓ నాగయ్య, డైరెక్టర్లు, ఏఈఓలు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

**పది ఎకరాలకు రైతు భరోసా అందించాలి**

**బొమ్మలరామారం :** పది ఎకరాలు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అందించాలని పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ అన్నారు. రైతు బంధు పథకం రైతుల అభిప్రాయ సేకరణలో భాగంగా మండల కేంద్రంలో పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏడీఏ పద్మా వతి, ఏఓ పద్మ, ఆంజనేయులు, రమాదేవి, బేధ్యా నాయక్, ఆగయ్య, ,శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ బాల్‌నర్సింహ

## కొనసాగుతున్న 'సీపీఎం పోరుబాట'



మోత్కూరు : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**భువనగిరి రూరల్ :** మండలంలోని చందుపట్ల, రాంచంద్రాపురం వెళ్లేందుకు హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై అండర్‌పాస్ నిర్మించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కమిటీ సభ్యులు సిలవేరు ఎల్లయ్య, రొడ్డబోయిన వెంకటేశం, దానయ్య, కృష్ణ, పాల్గొన్నారు.

**మోత్కూరు :** ప్రజా సమస్యలపై సీపీఎం చేపట్టిన పల్లె పల్లెన పోరుబాట కార్యక్రమంలో మంగళవారం కొనసాగింది. పోరుబాట కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలో బయోమెగ్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ తహసిల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొల్లు యాదగిరి, పైళ్ల యాదిరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి వెంకటనర్సు, యాదయ్య, నర్సింహ , చంద్రయ్య, గంగయ్య పాల్గొన్నారు.

**భువనగిరిటౌన్ :** జాతీయ రహదారుల వెంట సర్వీస్ రోడ్లు వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని అనంతారం రైల్వే బ్రిడ్జి వద్ద నిలిచిన సర్వీసు రోడ్డు పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బట్టుపల్లి అనురాధ , మాయ కృష్ణ, వనం రాజు ఎల్లయ్య వల్దాస్ అంజయ్య బాలకృష్ణ లావుడియ రాజు, చింతల శివ ,కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.

**వలిగొండ :** నూతన రేషన్ కార్డులు, వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని దాసిరెడ్డిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యాలు, కొమ్ము స్వామి, శంకరాచారి, కందుల బాలయ్య, అశోక్, నర్సయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**మోత్కూరు :** గురుకుల పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరు ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలను విద్యార్థి సంఘాల నాయకులు సందర్శించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. గురుకులాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. గురుకులాల సమస్యలపై రీజనల్ కోఆర్డినేటర్ ఫోన్ చేసిన కనీసం స్పందించడం లేదన్నారు. రెండు రోజులుగా గురుకుల పాఠశాలలో మెనూ పాటించకుండా, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మెంబర్ బుర్రు అనిల్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, మందుల సురేష్, అనిల్, శ్రీకాంత్, ప్రవీణ్, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

### విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ బాలమణి

**రామన్నపేట :** విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకోవాలని ఎంపీపీ పూస బాలమణిబాలనర్సింహ, యజ్ఞఫౌండేషన్ అధ్యక్షుడు పాలెం వెంకటేష్ అన్నారు. బుధవారం యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిరిపురం, ఇంద్రపాలనగరం ఉన్నత పాఠశాలకు చెందిన 200మంది విద్యార్థులకు వివేకానందుని జీవితం–సందేశం పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుడి బోధనలు యువతకు ప్రేరణను కలిగిస్తాయన్నారు. దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కల్లెట్ల అరుణ్‌సాగర్, యాట మహేందర్, బడుగు హరినాథ్, ఉదయ్‌కిరణ్, గంజి విజయ్‌కుమార్, భూమిక పలువురు ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం

**చౌటుప్పల్ :** డీసీసీబీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సుర్వి నర్సింహ, దేవేందర్, శ్రీనివాస్, ఎండీ.బాబాషరీఫ్, బాలకృష్ణ, భార్గవ్, శేఖర్, నర్సింహ, గంగారాములు పాల్గొన్నారు.

**ర్యాకల శ్రీనివాస్‌కు..**

**భువనగిరి రూరల్ :** ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన ర్యాకల శ్రీనివాస్‌ను మంగళవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండ, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, ఎడ్ల సత్తిరెడ్డి, ఏవీ కిరణ్ కుమార్, నీల ఓంప్రకాష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, రమేష్, మల్లయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

### పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాలి

**ఆత్మకూరు(ఎం):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సాంస్కృతిక విభాగం కమిటీ జిల్లా కన్వీనర్ కట్టా రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డీఎస్సీ నియామకాలు జరిగే వరకు పాఠశాలల్లో తాత్కాలికంగా విద్యా వలంటీర్లను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జూకంటి కరుణాకర్, జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్, ఎలిమినేటి సోమయ్య పాల్గొన్నారు.

### కోల శంకర్‌కు నివాళి

**యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్):** ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన కోల శంకర్ 34వ వర్ధంతిని మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాగరాజు, భిక్షపతి, ఆడివయ్యా, సోమ య్య, రాందాస్, ఐలయ్య, ప్రవీణ్, మహేష్ పాల్గొన్నారు.

---

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**భువనగిరి రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కనుకుంట్ల రమేష్ మాట్లాడుతూ గ్రూప్ 1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం మెయిన్ పరీక్ష అభ్యర్థుల అర్హుల జాబితా పెంచాలన్నారు. గ్రూప్ 2, 3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. మెగా డీఎస్సీ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో కొలిచెలిమ మల్లికార్జున్, మంగు నర్సింహరావు, కందాడి శ్రీధర్, నాగు నరేష్, కడారి కృష్ణ, కొత్త మహేందర్, రావుల సంతోష్, బోడ స్వామి, నరాల రమేష్, ముత్యాల సాయికిరణ్, మర్రి శివకుమార్, సాయి, రోహిత్, బాలరాజు యాదవ్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** నిరుద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్, దిండు భాస్కర్, కిషోర్, అంతటి నరేష్, పందుల శరత్, వెంకటేష్, మల్లారెడ్డి, వినయ్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, గౌతమ్, శివసాయి, భరత్ కుమార్, భాస్కర్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, పెళ్ల ప్రశాంత్, పరకాల రాంబాబు, లోడి మహేష్, బండారి సాయి, బొజ్జ పవన్, వనం మధు తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మందాడి రంజిత్ రెడ్డి, రాచకొండ కృష్ణ, సుదర్శన్, శ్రీనివాస్, మహేష్, హరీష్, రామకృష్ణ, మత్స్యగిరి, నాగరాజు, మల్లేశం, వెంకటేశం, మోహన్ రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ గ్రూప్ 1, 4 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, గొలనుకొండ ప్రభాకర్, గంగపురం శ్రవన్, వంగూరి సిద్ధు, ఇట్టమోని బాలు, చిలువేరు నరేందర్, గడ్డం మహేశ్, సాయికిరణ్ పాల్గొన్నారు.

**గుండాల :** నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి మహిళలకు 33శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమార్, తింగిలి విజయ్‌రెడ్డి, గజరాజు కాశి, మచ్చ వివాకర్‌రెడ్డి, శ్రీకాంత్, మధు, సురేష్, శివ పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లపై తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసినవారిలో పార్టీ మండల అధ్యక్షుడు ఉష్కాగుల గిరిబాబు, ఎలిజాల శ్రీను, కాట్కురి శ్రీకాంత్, మంజునాథ్, రాజు, శ్రవణ్, నవనీత్, సాయి, గురునాథ్, యశ్వంత్, శివ, నరేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** నిరుద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్‌కుమార్ జాదవ్ అన్నారు. మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంగా రామాగౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పక్కీరు రాజేందర్ రెడ్డి, జగ్గర్ల ఆనంద్ గౌడ్,జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు సదానందం గౌడ్, గణేష్ ,భాస్కర్,మహేష్, భాను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్: ధర్నా నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు



చౌటుప్పల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు



భూదాన్‌పోచంపల్లి : తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు



ఆత్మకూరు(ఎం): డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**బొమ్మలరామారం :** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు.మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. హెచ్‌ఎండీఏ నిధులు రూ.25 కోట్లతో పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీ మేరకు రైతులకు రూ.2లక్షల రుణాలు మాఫీ పక్కాగా జరుగుతుందన్నారు. రైతు భరోసా అర్హులైన రైతులందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి, తహసీల్దారు శ్రీనివాసరావు, వైద్యాధికారి శ్రావణ్ కుమార్, మధు సూదన్ రెడ్డి, యంజాల కళ, మల్లేష్, సునీత, తిరుపతి రెడ్డి, సత్యనారయణ, గట్టయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, బాలకృష్ణ, రవీందర్ రెడ్డి, సురేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**

**బొమ్మలరామారం(తుర్కపల్లి) :** రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మించనున్న వ్యాపారం సముదాయాల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా పథకం నిర్వహించిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా పథకం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదేవిధంగా మండలం కేంద్రంలోని పీహెచ్‌సీలో విశ్రాంతి షెడ్డు నిర్మాణం, మండలంలోని జగ్గయ్య తండాలో సీసీ రోడ్డు పనులకు, వేల్పుపల్లి, వాసాల మర్రి గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : పల్లె దవాఖాన భవనాన్ని ప్రారంభిస్తున్న విప్ ఐలయ్య

### కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని వినతి

**మోత్కూరు :** రైతులు పండిస్తున్న పంటలకు కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు పాటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పైళ్ల యాదిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎంఎస్‌పీ లోప భూయిష్టంగా ఉన్నాయన్నారు. స్వామినాధన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ధరలకు అదనంగా 50శాతం కలిపి ధరలు నిర్ణయించాలని మోదీ ప్రభుత్వం ప్రకటించిన పంటల కనీస మద్దతు ధరలు ఇవ్వకుండా రైతాంగాన్ని మోసం చేశారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 14 రకాల పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 50శాతం కలిపి నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి లోపాలను సవరించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందించాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్క రించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రైతు భరోసా కింద ఎకరానికి రూ.7500 వెంటనే అందించాలన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పైళ్ల రాంరెడ్డి, మాంద్ర చంద్రయ్య, పసునూరి చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## హిందువులకు రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలి

**చౌటుప్పల్ :** పార్లమెంట్‌లో హిందూ సమాజాన్ని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ బేషరతుగా హిందువులకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్‌లు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీతోపాటు ఆయన కుటుంబసభ్యులు మొదటి నుంచి హిందూ వ్యతిరేకులేనన్నారు. హిందూ సమాజానికి వ్యతిరేకంగా చట్టాలను రూపొందించడంలో వారంతా ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, భూపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, వెంకటేశం, బాతరాజు స త్యం , వనం ధనుంజయ్య, వెంకటేశం,గోశిక పురుషో త్తం , కృష్ణ, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, పాండు, అమృతం దశరథ, రవీందర్, వెంకటేశం, భాస్కర్, శివప్రసాద్, రవి, భానుప్రకాష్, పాండు పాల్గొన్నారు.




చౌటుప్పల్ : రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

### ఐద్వా ఆధ్వర్యంలో సర్వే

**చౌటుప్పల్ :**పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో నెలకొన్న సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల జయమ్మ, దొడ్ల అండాలు, హర్ష బేగం, చింతకింది శారద, పంతంగి శోభారాణి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం



ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

**భువనగిరిటౌన్ :** భువనగిరిలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను బీజేవైఎం నేతలు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్, అవైజ్‌చిస్తీ, చల్లగురుగుల రఘుబాబు, మజహర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు వీడ్కోలు సన్మాన సభ

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో బుధవారం ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌తో పాటు ఎంపీటీసీలకు వీడ్కోలు సన్మాన సభను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే కృషి

**భువనగిరిటౌన్ :** జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం అన్నారు. టీయూడబ్ల్యూ జే (ఐజేయూ) భువనగిరి కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పట్టణ కమిటీలను ఎన్నుకున్నారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ సోమయ్య, ఎండీ ఇబ్రహీం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

### బస్సు సౌకర్యం కల్పించాలి

**గుండాల :** మండలంలోని నూనెగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ కరోనా కాలంలో గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సును రద్దు చేశారన్నారు. రద్దు చేసిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరారు. ఆర్టీసీ బస్సు గ్రామానికి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బస్సు సౌకర్యాన్ని కల్పించి గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూనం సైదులు, నర్సయ్య, అనసూర్య, తొట్ల రమేష్, అండెం యాదిరెడ్డి, అంజిరెడ్డి, రాంరెడ్డి, మచ్చ రామ చంద్రయ్య, యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

**యాదగిరిగుట్ట రూరల్:** ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పంజాల వెంకట్ గౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలోని కైలాసపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని మంగళవారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐవీఎఫ్ జాతీయ సలహా కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి, కార్యదర్శి సామ శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్, జయమ్మ, వీరేష్ కుమా ర్, రాజయ్య గుప్తా, ఉమామహేష్, మౌనిక, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాము, స్వర్ణ పాల్గొన్నారు.

### పెద్ద చెరువు అలుగుకు మరమ్మతులు చేపట్టాలి

**భువనగిరిటౌన్ :** బీబీనగర్ పెద్ద చెరువు అలుగు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బీబీనగర్‌కు చెందిన పిట్టల అశోక్ మంగళవారం కలెక్టర్ హనుమంతు కే. జెండగేకు వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న హెచ్‌ఎండీఏ మినిట్యాంక్ బండ్ పనులు ప్రారంభించాలని వినతిపత్రంలో కోరారు.

### హామీలు అమలు చేయాలి

**ఆత్మకూరు(ఎం):** ఎన్నికల సమయంలో ప్ర జలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల ని బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణాఉపేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఏపీలో టీడీపీ ప్రభుత్వం పెంచిన పింఛన్లను వెంటనే అమలు చేశారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలవుతున్న పెంచిన పింఛన్లను అమలు చేయడం లేదన్నారు.